# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 02 ఫిబ్రవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8


### తెలంగాణకు ఏం ఇచ్చారనేందుకు

# రాష్ట్ర బడ్జెట్ కాదు..

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి1,(నినాదం న్యూస్):** బడ్జెట్‌లో తెలంగాణకు ఏం ఇచ్చారని కొందరు అడుగుతున్నారని.. అది రాష్ట్ర బడ్జెట్ కాదన్న విషయం గుర్తించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కిషన్‌రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బడ్జెట్ ఎంతో ప్రత్యేకమైనదని, పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల కల్పనకు మోదీ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. పేదలు, మధ్య తరగతి ప్రజలు, ఉద్యోగులకు ఎంతో మేలు చేసేలా బడ్జెట్ ఉందన్నారు. రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్నును ప్రభుత్వం మినహాయింపును ఇచ్చి.. మధ్య తరగతికి గొప్ప ఊరటనిచ్చిందని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా వేసిన తొలి అడుగుగా పేర్కొన్నారు. తెలంగాణకు ఏం ఇచ్చారని అడిగేందుకు ఇది కేవలం రాష్ట్ర బడ్జెట్ కాదని.. కేంద్రం అమలు చేసే అన్ని పథకాల్లో తెలంగాణకు సైతం భాగస్వామ్యం ఉంటుందన్నారు. రాబోయే ఐదేళ్లలో ఎంఎస్ఎంఈలకు బడ్జెట్‌లో రూ. 1.50 లక్షల కోట్లు కేటాయించారని, ఇందులో తెలంగాణకు సైతం లబ్ధి జరుగుతుందన్నారు. స్టార్టప్ కంపెనీలకు రూ.10 వేల కోట్లతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారని, అందులోనూ తెలంగాణ స్టార్టప్ కంపెనీలకు ప్రయోజనం ఉంటుందని చెప్పారు. 50 ఏళ్ల వరకు వడ్డీ లేని రుణాలతో

మిగతా2లో

### పేదలకు అపన్నహస్తం

# సీఎం సహాయనిధి

### లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ భీమ్ భరత్



**చేవెళ్ల, ఫిబ్రవరి 01(నినాదం న్యూస్):** నిరుపేదలకు అపన్న హస్తం సీఎం సహాయనిధి అని చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ పేర్కొన్నారు. శనివారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలానికి సంబంధించిన ముఖ్య మంత్రి సహాయ నిధి కొరకు గౌరవనీయులు శ్రీ గడ్డం ప్రసాద్‌కుమార్ ఆద్వర్యంలో సీఎం సహాయ నిధి చెక్కులను చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామేన భీమ్ భరత్ షాబాద్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి 4,52 500- లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు

మిగతా2లో

### మంగాపురంలో వైభవంగా

# బ్రహ్మోత్సవాలు

### చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా తీర్థగోష్టి

### నూతన శిఖరం ప్రతిష్ట



**మేడ్చల్ ప్రతినిధి,ఫిబ్రవరి1,(నినాదం న్యూస్):** ఉప్పల్ నియోజక వర్గం మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధి మంగాపురం కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా భక్తులకు తీర్థ గోష్టి నూతన శిఖర ప్రతిష్ట (సుదర్శన చక్రం) కుంభాభిషేకం జరిగింది. పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రవీందర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



### తాళం వేసి వున్న ఇంట్లో

# చోరీ

### 12 తులాల బంగారం, వెండి ఆభరణాలు చోరీ

### శ్రీమన్నారాయణ కాలనీలో ఘటన

**కోదాడ, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో తాళం వేసి వున్న ఇళ్లలో వరుస దొంగతనాలు చోటు చేసుకుంటున్నాయి. శుక్రవారం ఒక దొంగతనం వెలుగులోకి రాగా, శనివారం మరో ఇంట్లో జరిగిన దొంగతనం వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీమన్నారాయణ కాలనీ లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ కి పాల్పడిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా వున్నాయి. కోదాడ పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీకి చెందిన ఎం ఎల్ నరసింహా రావు గతంలో

మిగతా2లో



## తెలంగాణకు ఏం ఇచ్చారనేందుకు రాష్ట్ర బడ్జెట్ కాదు..

(మొదటిపేజీ తరువాయి..)

తెలంగాణకు ప్రయోజనం కలుగుతుందన్నారు. కేంద్రం ఏ సంస్కరణ తీసుకొచ్చినా.. తెలంగాణకు, రాష్ట్ర ప్రజలకు ప్రయోజనం ఉందని చెప్పారు. అర్బన్ స్టేట్‌గా ఉన్న తెలంగాణకు రూ.10 వేల కోట్లు రానున్నాయని.. అమృత్ పథకం ద్వారా రాష్ట్రానికి లబ్ధి జరుగుతుందని వివరించారు.

## పేదలకు అపన్నహస్తం సీఎం సహాయనిధి



(మొదటిపేజీ తరువాయి..)

నిరుపేదల ఆరోగ్యానికి భరోసా సీఎం సహాయనిధి అని, పేద ప్రజలు అనారోగ్యాల బారిన పడినప్పుడు, సీఎం సహాయనిధి అప్పన్న హస్తంతో కార్పొరేట్ హాస్పిటల్ లో వైద్య చేయించు కొని తమ ప్రాణాలను రక్షించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి టీ పి సి సి కార్యదర్శి రామ్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు చెన్నయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు పెంట రెడ్డి సురేందర్ రెడ్డి  షా బాద్ మాజీ సర్పంచ్ రవీందర్ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు శ్రీరామ్ రెడ్డి  అత్తర్ పాషా  రేగడి దోశ్వాడ ఆనంద్ ,మండల ఆయా గ్రామాల నుంచి వచ్చిన సీనియర్ నాయకులు మండల ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచ్లు అన్నీ సంఘాల అధ్యక్షులు వైస్ ప్రెసిడెంట్ లు మాజీ ఎంపిటిసిలు యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ చైర్మన్మలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసి వున్న ఇంట్లో చోరీ

(మొదటిపేజీ తరువాయి..)

రెవెన్యూ శాఖలో డిప్యూటీ ఎంఆర్‌వోగా పనిచేసి రిటైర్ అయ్యారు. ఆయన కుటుంబసభ్యుల హాస్పిటల్ పని నిమిత్తం రెండు రోజుల క్రితం తమ ఇంటికి తాళం వెళ్లారు. ఆ ఇంటికి తాళం వేసి వుండటాన్ని గమనించిన కొందరు గుర్తు తెలియని తాళం పగుల గొట్టి ఇంటిలోకి చొరబడి కబోర్డ్స్ , తలుపులు పగలగొట్టి బీరువా లో నగలు దొంగిలించారు. శనివారం చుట్టుపక్కల వారు ఇంటి తాళాలు పగుల గొట్టి వుండటాన్ని గమనించి నరసింహారావు కుటుంబ సభ్యులకు  సమాచారం అందించారు. దీనితో వారు ఇంటికి  వచ్చి చూడగా దొంగతనం జరిగినట్లుగా గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ సంఘటనలో  ఇంట్లో ఉన్న 12 తులాల బంగారు ఆభరణాలు , 500 గ్రాముల వెండి అపహరణకు గురైనట్లుగా గుర్తించారు. వాటివిలువ పదిహేను లక్షల రూపాయల ఉటుందని తెలిపారు. ఈ  విషయం సమాచారం తెలుసుకున్న కోదాడ పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. ఈ సంఘటన పై బాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు.



# బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం..

- రాష్ట్ర ఎంపీలు గొంతు విప్పరా.?
- వికసిత భారత్ అంటూనే వివక్ష చూపిన కేంద్రం
- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మేడ్చల్ ప్రతినిధి,ఫిబ్రవరి1,(నినాదం న్యూస్):** ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల కేంద్రం వివక్ష చూపింది. దేశమంటే మట్టి కాదోయో దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్ దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరం అన్నారు. బడ్జెట్ లో తెలంగాణకు మొండి చెయ్యి చూపారు. ఇద్దరు కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు ఉండి కూడా ఏం సాధించారో చెప్పాలన్నారు. కేంద్ర జీడీపీకి 5.1శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోస పోయింది. ఇటు కాంగ్రెస్ ఎంపీలు అదే విధంగా తెలంగాణకు నిధులు రాబట్టుకోవడంలో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైంది. నమ్మి 16 సీట్లలో కాంగ్రెస్, బీజేపీలను గెలిపిస్తే, ఇద్దరూ కలిసి తెలంగాణకు మొండి చెయ్యి ఇచ్చారు. 8 మంది బిజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, రాష్ట్రానికి ప్రత్యేకంగా 8 రూపాయలు కూడా అధికంగా సాధించిన దాఖలాలు లేవు. కేంద్రం ఇతర రాష్ట్రాలకు కేటాయింపులు చేయడం సంతోషం, ఇందులో మాకు ఎలాంటి బాధ లేదు. కానీ తెలంగాణ పరిస్థితి ఏమిటో కాంగ్రెస్, బిజేపీ ఎంపీలు చెప్పాలి. తెలంగాణలో ప్రాజెక్టుల సంగతి ఏమిటి? పునర్విభజన చట్టం హామీల పరిస్థితి ఏమిటి? ప్రశ్నించాల్సిన కాంగ్రెస్, బిజేపీ ఎంపీలు మౌనం దాల్చారు. తెలంగాణకు ప్రయోజనాల కోసం, తెలంగాణ ప్రజల కోసం ఎప్పటికైనా పోరాడేది బిఆర్ఎస్ పార్టీయేనని మరోసారి రుజువైంది. తెలంగాణ ప్రయోజనాలు కాపాడటంలో బిజేపీ, కాంగ్రెస్ పార్టీలు వైఫల్యం చెందుతున్నాయన్న విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు.

# సింగరేణి పాఠశాలలు ఉన్నత ప్రమాణాలు, విద్యకు నిలయాలు






- సింగరేణి వార్షికోత్సవ సభలో ఎడ్యుకేషనల్ సెక్రెటరీ

**మణుగూరు ఫిబ్రవరి1(నినాదం న్యూస్) :** సింగరేణి పాఠశాలలు ఉన్నత ప్రమాణాలకు ఉన్నత విద్యకు నిలయాలుగా మారుతున్నాయని సింగరేణి జిఎం ఎడ్యుకేషనల్ సెక్రెటరీ గుండా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. శనివారం పీవీ కాలనీలో ఉన్న సింగరేణి పాఠశాల 47 వ వార్షికోత్సవ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో ఇన్చార్జి జిఎం లక్ష్మీపతి గౌడ్ డిజిఎం పర్సనల్ రమేషు ఎస్ ఓ టు జి ఎం శ్యాంసుందర్ అధ్యక్షతన వార్షికోత్సవం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సింగరేణి పాఠశాలలు నాణ్యమైన విద్యను ఉన్నత ప్రమాణాల తో పాటు ఉన్నత సౌకర్యాలను కల్పిస్తుందని ఆయన అన్నారు. సింగరేణి పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు పెద్దపెద్ద చదువులు చదువుతూ ఉన్నత స్థానంలో స్థిరపడి ఉన్నారని ఆయన అన్నారు. ఆ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు సృజనాత్మక జ్ఞానాన్ని బోధించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఇన్చార్జి జిఎం లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి సింగరేణికి సింగరేణి పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు సాధించాలని ఆయన అన్నారు. విద్యను అభ్యసించుటలో విద్యార్థులు ఏకాగ్రతతో వ్యవహరించాలని సెల్ ఫోన్లకు టీవీలకు దూరంగా ఉంటూ ఏకాగ్రతతో విద్యను అభ్యసిస్తే ఉన్నత స్థానాలు అధిరోహించవచ్చని ఆయన అన్నారు. విద్యార్థుల చదువు పట్ల ఉపాధ్యాయులే కాక తల్లిదండ్రులు కూడా పిల్లలను క్రమశిక్షణతో పెంచాలని దీనినే స్ఫూర్తిగా తీసుకొని ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కూడా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. 47 సంవత్సరాలుగా మణుగూరు పివి కాలనీ సింగరేణి పాఠశాల లో అభ్యసించిన విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడి ఉన్నారని నేటి విద్యార్థులు కూడా వాళ్ళని స్ఫూర్తిగా తీసుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. పాఠశాల వార్షికోత్సవం పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. వార్షికోత్సవం సందర్భంగా పాఠశాలలో క్రీడలను నిర్వహించి వివిధ రంగాల్లో నాట్యాల్లో క్రీడలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

# చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

- లక్ష డప్పులు వేల గొంతులు సభ గోడపత్రిక ఆవిష్కరణ
- ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని ప్రజా గ్రంథాలయం వద్ద శనివారం రోజు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న తలపెట్టిన లక్షల డప్పులు వేల గొంతులో సభ గోడపత్రికను హస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ముల్కనూర్ మాజీ ఉప సర్పంచ్ కొలుగురు రాజు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సుదీర్ఘ పోరాటం అనంతరం  సుప్రీంకోర్టు తీర్పు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా వచ్చింది. అమలు నిర్ణయం మాత్రం రాష్ట్రాలకు ఇస్తూ కోర్టు ఆదేశించింది. దీంతో ఎంతో మంది అమరుల త్యాగాల అనంతరం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అమలు ను కాంక్షిస్తూ ఈనెల 7న నిర్వహించే సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రేణిగుంట్ల బిక్షపతి, గజ్జల సురేష్, కండే సుధాకర్, తాళ్లపల్లి ఆశీర్వాదం, సిక సురేష్, బుగ్గ సుధీర్, మాడుగుల వీరస్వామి, మాడుగుల పోచయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్, బొల్లోనీపల్లినీ కలిపి ఎంపీటీసీ చేయండి



**భీమిదేవరపల్లి ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్) :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం లోని రాంనగర్ గ్రామాన్ని ఎంపీటీసీ ముసాయిదా జాబితాలో రంగయపల్లితో కలిపారు. శనివారం రోజు రాంనగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సయ్యద్ భాష ఆధ్వర్యంలో రాంనగర్ మంగళపల్లి బొల్లోనిపల్లి గ్రామాలను కలిపి ఒక ఎంపీటీసీ చేయాలని భీమదేవరపల్లి ఎంపీడీవో వీరేశం కు వినతిపత్రం ఇచ్చారు. రంగయ్య పల్లి తో కలిపి ఎంపిటిసి ఉండడం వలన రెండు గ్రామాలకు మధ్య మరో వంగర పరిపాలన సౌలభ్యం కొరకు ఎంపీటీసీ రెండు ప్రాంతాలను చూసుకోలేకపోతున్నాడు. బొల్లోనిపల్లి, రామ్ నగర్ లను ఒక ఎంపిటిసి కిందికి తీసుకువస్తే బాగుంటుందని వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పార్నంది వెంకటయ్య, కనుకం నరేష్, డప్పు శ్రీనివాస్, డప్పు సృజన్ తదితరులు ఉన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో కరీంనగర్‌కు నిరాశ మిగిల్చింది

**- గుంజపడుగు హరిప్రసాద్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు**



**కరీంనగర్, ఫిబ్రవరి 1(నినాదం న్యూస్) :** కేంద్ర బడ్జెట్ లో కొత్తపల్లి, మనోహరాబాద్ రైల్వే లైన్ కు మొండి చెయ్యి ఇచ్చారు.ఎంపి ప్రతిపాదించిన కరీంనగర్-హసన్ పర్తి రైల్వే లైన్ ప్రస్తావనే లేదని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఇక్కడి నుండి కాకినాడ పోర్టు అక్కడి నుండి చైనాకు గ్రానైట్ రవాణా ద్వారా ఆదాయం వచ్చే కరీంనగర్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ కూడ గాలికి వదిలేశారు.అదే విధంగా తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి విద్యా వైద్య ఇన్‌స్టిట్యూట్స్ కానీ సైనిక్ స్కూల్స్ గురించి కానీ ఎక్కడ ఈ బడ్జెట్ లో చెప్పలేదు.పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా నవోదయ విద్యాలయాలు కేటాయింపు జరుగలేదు.ఈరాష్ట్రం నుండి బిజెపి ఎనిమిది మంది రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ కు ఎనిమిది మంది ఎంపీ లు ఉండి కేంద్రంలో రెండు మంత్రి పదవులు ముఖ్యంగా మన కరీంనగర్ నుండి గెలిచిన ఎంపి గెలిచి మంత్రిగా ఉన్న బండి సంజయ్ కూడ మన కరీంనగర్ కు నిధులు తీసుకు రావడంలో విఫలం చెందాడు.అదే ఈరోజు బిఆర్ఎస్ పార్టీ ఎంపిలకు పార్లమెంటులో ప్రాతినిధ్యం ఉంటే మాత్రం కచ్చితంగా ఈ పరిస్థితి వచ్చేది కాదు. బిఆర్ఎస్ పార్టీ ఎంపి లు ఉన్నప్పుడు తెలంగాణ రావలసిన నిధుల కోసం పోరాటం చేసిన చరిత్ర తెలంగాణ ప్రజలకు తెలుసు. కేంద్ర ప్రభుత్వాన్ని బెదిరించే రాష్ట్రాలకు మాత్రమే అధిక నిధులు ఇస్తున్నారు కానీ మన ముఖ్యమంత్రి బడే బాయ్ అని కలివిడిగా ఉన్న కూడ మన తెలంగాణ రాష్ట్రాన్ని పట్టించుకోవడం లేదని గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో కూడ విఫలం చెందిందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టం 1

**-మాజీ ఎమ్మెల్యే రేగకాంతారావు**



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి1 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ మోసాలను ప్రజల్లో ఎండగట్టాలని బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మాజీ ప్రభుత్వ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.శనివారం మండల పరిధిలోని మర్కోడు పంచాయతీ సుద్ధరేవు గ్రామంలో మణుగూరు ఏఈఓగా విధులు నిర్వహిస్తున్న కొమరం లక్ష్మణరావు గారి మాతృమూర్తి ముత్యం భాయ్ అనారోగ్యంతో మృతి చెందారు. మరియు మర్కోడు గ్రామానికి చెందిన తాళ్లపల్లి వెంకటనారాయణ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి కూడా వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామంజి గూడెం పంచాయతీ తునికిబండ్ల గ్రామం సీనియర్ నాయకులు గొగ్గెల లక్ష్మయ్య తండ్రి దశదినకర్మలకు హాజరై వారి కుటుంబాలను పరామర్శించారు.అనంతరం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికల ముందు 6 గ్యారంటీలో అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరించిందన్నారు. చిన్న గ్రామపంచాయతీలను సంక్షేమ పథకాలను అందించడం కోసం ఎంపిక చేసుకోవడం ఈ ప్రభుత్వం చేతగానితనానికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గ్రామసభల్లో ప్రజలు ఎక్కడికి అక్కడ నిలదీస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. ఈడి దాడుల్లో మంత్రి పొంగిలేటి ఇంట్లో పట్టుబడిన డబ్బులు ఎక్కడికి వెళ్లాయో కేంద్ర ప్రభుత్వం సమాచారం ఇవ్వడం లేదని ప్రజల పక్షాన ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటివరకు రైతు భరోసా ఇవ్వలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణకు నోచుకునే హామీల గురించి ప్రజాక్షేత్రంలో గ్రామసభలో ప్రశ్నించిన వారిపై భౌతికంగా దాడులకు పాల్పడడం ఎంతవరకు సబాబు అని ఆయన ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ కు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి హనుమంతరావు,మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, కోపరేటివ్ చైర్మన్ గొగ్గెల రామయ్య, ప్రధాన కార్యదర్శి షేక్ బాబా,నాయకులు మహమ్మద్ ఖయ్యూం,కొమరం సతీష్, ఆదామ్,హరీప్,బాబు, వేమూరి సత్యం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వేమూరి రాంబాబు, కోపరేటివ్ డైరెక్టర్ సాంబశివరావు, నరసింహారావు, శ్రీను, ప్రచార కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న లక్షల డప్పులు వేల గొంతుల సాంస్కృతిక ప్రదర్శన విజయవంతం చేద్దాం

- **అంబేద్కర్ కూడలిలో వాల్ పోస్టర్ విడుదల**
- **తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వెంటనే అమలు చేయాలి**
- **కమిషన్ల పేరుతో కాలయాపన చేయడం మానుకోవాలి**
- **ఎంమ్మార్పీఎస్, ప్రజాసంఘాల నాయకులు**



**కొడంగల్ నినాదం :** ఆగస్టు 1న భారత అత్యున్నత న్యాయస్థానం 7గురితో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సానుకూల తీర్పునిచ్చి.. ఆయా రాష్ట్రాలు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసుకోవచ్చుని వర్గీకరణ న్యాయబద్ధమని తెలిపిందని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా సుప్రీం తీర్పును స్వాగతించి వెంటనే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేపడతామని హామీ ఇచ్చి దాదాపుగా నాలుగు నెలలు గడుస్తున్నా ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం సరికాదని అని ఎంఆర్పిఎస్ నాయకులు మల్కన్న మాదిగ, అంజి మాదిగలు అన్నారు.శనివారం కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో లక్షడప్పులు-వేల గొంతులు కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేసారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, వర్గీకరణ లేకపోవడంతో మాదిగలకు రావలసిన విద్య,ఉద్యోగ,రాజకీయ సంక్షేమ అవకాశాలు అందడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై కాలయాపన చేయకుండా త్వరగా అమలు చేయాలనే డిమాండ్ తో ఈనెల7న హైదరాబాద్ కేంద్రంగా మాదిగల అస్తిత్వమైన డప్పు లతో లిలక్ష డప్పులు-వేల గొంతులలి సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ పిలుపునిచ్చారనీ వారు తెలిపారు.. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవడానికి కొడంగల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి నియోజకవర్గ పరిధిలోని మాదిగ సోదరులందరూ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. లక్ష డప్పు లు మోగించి వర్గీకరణ సాధించుకుందామని అన్నారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరిగితేనే మనకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు దక్కుతాయని అన్నారు. ఈకార్యక్రమంలో కొడంగల్ తాలూకా అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షుడు యు రమేష్ బాబు, డివిఎంసి మెంబర్ దస్తప్ప, మాజీ సర్పంచ్ రమేష్ బాబు, ఎం ఎస్ ఎఫ్ కొడంగల్ అధ్యక్షులు మదు మాదిగా ఎం ఎస్ పి కళా మండలి మైలారం శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రేగడి మైలారం అధ్యక్షుడు యేసు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్నయ్య మాదిగ కాశప్ప మాదిగ శైలు మాదిగ . సిద్దు మాదిగ అశోక్ మాదిగ, నాగేష్ మాదిగ దశరథ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.....

## రోజూ బ్రౌన్ రైస్ తింటే.. మన శరీరంలో జరిగేది ఇదే..!

అప్పట్లో మన పూర్వీకులు ఎక్కువగా సహజసిద్ధమైన ఆహారాలనే తినేవారు. కానీ ఇప్పుడు అన్నీ కృత్రిమ ఆహారాలు అయిపోయాయి. ఇక రైస్ విషయానికి వస్తే తెల్లగా మల్లెపువ్వులా ఉంటేగానీ ఎవరూ తినడం లేదు. కానీ ఇలాంటి రైస్‌ను తినడం అంత మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వైట్ రైస్ అనేది మనకు అనేక రకాలుగా చేటు చేస్తుందని అంటున్నారు. వైట్ రైస్‌కు బదులుగా బ్రౌన్ రైస్‌ను తినాలని పోషకాహార నిపుణులు సైతం సూచిస్తున్నారు. ఒకప్పుడు మన పూర్వీకులు బ్రౌన్ రైస్‌నే అధికంగా తినేవారు. కానీ ఇప్పుడు మనం తింటున్న వైట్ రైస్ కారణంగా మనకు అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. అయితే బ్రౌన్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. రైస్‌ను తింటే రోగాలు నయం అవుతాయని వారు అంటున్నారు.

# మేయర్ దంపతులను కలిసిన నాయకులు ప్రజలు





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్ గా కార్పొరేషన్ అభివృద్ధికి అధికారులు, పాలకవర్గం సమన్వయంతో ఎంతగానో కృషి చేసిన కోలన్ నీలా గోపాల్ రెడ్డి పదవీ కాలం విజయవంతంగా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా శనివారం మేయర్ దంపతులు కొలను నీలా గోపాల్ రెడ్డిని వారి నివాసం వద్ద 12వ డివిజన్ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి,సుబ్బారెడ్డి ఆద్వర్యంలో ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2,ఏ.ఎస్ రాజు నగర్, ఫేస్ 3 ప్రెసిడెంట్ సి హెచ్ మహేష్ ఆద్వర్యంలో ఇందిరమ్మ కాలనీ ఫేస్ 3 నాయకులు,అడ్వకేట్ నరసింహ రెడ్డి ఆద్వర్యంలో శివాలయం సాయినాథ్ నగర్ కాలనీ నాయకులు,స్థానిక డివిజన్ ఆయా కాలనీ వాసులు మర్యాద పూర్వకంగా కలిసి మేయర్



దంపతులను గజమాల, శాలువాలతో ఘనంగా సత్కరించి,వారిచే కేక్ కట్ చేయించి అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తొలి మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో,ప్రత్యేకంగా 12వ డివిజన్ పరిధిలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని,మొదటి నుండి మోడ్రన్ కార్పొరేషన్ గా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పని చేశామన్నారు. అందుకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, స్థానిక డివిజన్ నాయకులకు ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మాకు ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పించిన 12వ డివిజన్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.అధికారంలో ఉన్నా,లేకున్నా ఎల్లపుడూ ప్రజలలో ఉంటూ ఎప్పటికప్పుడు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా మేయర్ స్థానిక ప్రజలు, నాయకులకు భరోసా ఇచ్చారు.

# ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**- ఇసుక క్వారీల్లో అకస్మిక తనికి చేసిన**

**- మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్**

**మహాదేవపూర్ ఫిబ్రవరి1 (నినాదం న్యూస్):** ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్అధికారులను హెచ్చరించారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో ని ఇసుక క్వారీలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇసుక తీసే విధానం మరియు గోదావరి నుండి ఇసుక డంపింగ్ లారీల్లో లోడింగ్ విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోదావరి నది నుండి ఇసుక తీసే ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.గోదావరి నది నుండి ఇసుకను ఎన్ని మీటర్ల లోతు నుండి బయటకి తీస్తున్నారని, అలాగే లారీలలో ఏ విధంగా లోడు చేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. 2.6 టన్నుల బకెట్ ద్వారా లారీ కెపాసిటీని బట్టి లోడు చేస్తామని అధికారులు తెలిపారు. అనంతరం వే బ్రిడ్జ్ కాంటా వద్దకు వచ్చి లారీల తూకాన్ని చూశారు.

**అంతా బాగానే ఉంది**

మనం ఉన్నంత సేపు అంతా బాగానే ఉంటుందని మనం వెళ్ళిన తర్వాత అంతా వారి ఇష్టం వచ్చినట్టుగా వ్యవరిస్తారని టి జి ఎం డి సి ఎండి సుశీల్ కుమార్,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లతో చర్చించటం గమనార్హం.

**ముందుగానే అప్రమత్తమైన టీజీఎండిసి**

రాష్ట్ర అధికారుల బృందం ఇసుక క్వారీల్లో తనిఖీ కి వస్తుందన్న విషయం తెలుసుకున్న టీజీఎండిసి అధికారులు ఇసుక క్వారీల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా యజమానులతో కలిసి అప్రమత్తం అయ్యారు. లోడింగ్ ఛార్జ్,ఎక్స్ట్రా బకెట్, లాంటివి జరగకుండా అంత ప్రభుత్వ నిబంధనలకు లోబడే క్వారీలు నడుస్తున్నట్లు వ్యవహరించటం పట్ల పలు విమర్శలు వ్యక్తమయ్యాయి.

**లారీ డ్రైవర్లతో మాట మంతి**

క్వారీల్లోకి ఇసుక తీసుకు వెళ్లడానికి వచ్చిన లారీ డ్రైవర్లతో మాట్లాడుతూ మీరు ఏ విధంగా ఇసుకను తీసుక వెళ్తున్నారని లారీల బాడీలను కంపెనీ నుంచి వచ్చిన దానికంటే అధికంగా ఎందుకు పెంచారని అధిక లోడు తీసుకెళ్తున్నారా అని ప్రశ్నించాడు. ఆయన వెంట టిజిఎండిసి ఎండి సుశీల్ కుమార్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మైనింగ్ ఏడి జయరాజ్, తహసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్,ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ, టి జి ఎం డి సి పిఓ తారక్, తో పాటు పలువురు జిల్లా మండల స్థాయి అధికారులు ఉన్నారు.

# ఈ పండ్లతో ఎన్ని లాభాలు

మార్కెట్ లో మనకు అనేక రకాల వెరైటీ పండ్లు ఈ మధ్య కాలంలో ఎక్కువగా దర్శనమిస్తున్నాయి. చాలా మంది ఈ పండ్లను కొని తినేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. ఇక అలాంటి పండ్లలో స్టార్ ఫ్రూట్ కూడా ఒకటి. చెప్పినట్లుగానే నక్షత్రం ఆకారంలో ఈ పండు ఎంతో ఆకర్షణీయంగా పసుపు రంగులో కనిపిస్తుంది. దీని తియ్యదనం కారణంగా ఈ పండును చాలా మంది తీపి వంటకాల తయారీలో ఉపయోగిస్తుంటారు. అయితే స్టార్ ఫ్రూట్ ఆరోగ్య పరంగా మనకు అనేక లాభాలను అందిస్తుంది. స్టార్ ఫ్రూట్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. మన శరీరంలోని అనేక అవయవాలకు రక్షణ ఇవ్వడంలో ఈ పండ్లు అద్భుతంగా పనిచేస్తాయి. వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక పోషకాలను సైతం పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**రోగ నిరోధక శక్తికి..**

స్టార్ ఫ్రూట్ ను 100 గ్రామలు మేర తింటే మనకు సుమారుగా 31 క్యాలరీలు మాత్రమే లభిస్తాయి. తియ్యగా ఉన్నప్పటికీ ఈ పండ్లలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండ్లు బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో తినే ఆహారం శాతం తగ్గుతుంది. ఫలితంగా అధిక బరువు తగ్గవచ్చు. ఈ పండ్లను 100 గ్రాముల మేర తింటే సుమారుగా 2.8 గ్రాముల మేర ఫైబర్ పొందవచ్చు. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. మలబద్ధకం తగ్గుతుంది. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. దగ్గు, జలుబు నుంచి త్వరగా ఉపశమనం పొందవచ్చు. అలాగే ఈ పండ్లలోని విటమిన్ సి చర్మాన్ని సైతం ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మం పగలకుండా ఉంటుంది.

**మెదడు యాక్టివ్‌గా మారుతుంది..**

స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ ఎ కూడా అధిక మొత్తంలోనే ఉంటుంది. ఇది కూడా రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతోపాటు కళ్లను సంరక్షిస్తుంది. కంటి చూపు మెరుగు పడేందుకు సహాయం చేస్తుంది. స్టార్ ఫ్రూట్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కళ్లలో శుక్లాలు రాకుండా చూసుకోవచ్చు. కంటి ఆరోగ్యం మెరుగు పడుతుంది. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ బి6 అధికంగా ఉంటుంది. ఇది మెదడు పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతో మెదడు ఉత్తేజంగా మారుతుంది.

## పాతికేళ్ల నిరీక్షణ

# ఫలించేనా !

- మూడేళ్లు కొనసాగి మళ్లీ మొదటికి..
- 2014లో సర్వే కోసం రూ. 10 కోట్లు కేటాయింపు
- ఈ సారైనా రామగుండం-మణుగూరు రైల్వేలైన్ పట్టాలెక్కుతుందా
- రూ. 2,911 కోట్ల అంచనా వ్యయంతో మళ్లీ సర్వేకు నిర్ణయం
- నేటి కేంద్ర బడ్జెట్‌లోనైనా కేటాయింపులు జరిగేనా
- కొత్త రైలు మార్గం కోసం ఆశగా ఎదురుచూస్తున్న కోల్‌బెల్ట్



**ప్రజలు**

రైలు కూత ఎప్పుడు వినిపిస్తుంది తాము ఎన్నడు ప్రయాణించేది? ఇది కోల్‌బెల్ట్ ప్రాంత ప్రజల్లో ఏళ్ల తరబడిగా ఉన్న కోరిక. బొగ్గుతో పాటు ప్రజా రవాణాకు అనుకూలమైన రామగుండం-మణుగూరు కొత్త రైల్వేలైన్ ఏర్పాటు కలగానే మిగులుతున్నది. కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఈ రైలు మార్గం సర్వే కోసం నిధులు మంజూరు చేయడం.. ప్రక్రియ మొదటికి రావడం పరిపాటిగా మారింది. అటవీ శాఖ అభ్యంతరాలు.. ఏటా బడ్జెట్‌లో కేటాయింపుల కోసం ఎదురుచూపులతోనే కాలం గడిచిపోతున్నది. కొద్ది నెలల క్రితం ఈ అంశం మళ్లీ తెరమీదకు వచ్చింది. రైల్వే శాఖ సర్వే కోసం నిధులు కేటాయించి.. ఆర్డీవోలకు భూసేకరణ బాధ్యతలు అప్పగించింది. అయితే ఇందుకు సంబంధించి విధివిధానాలు, రూట్‌మ్యాప్ అందించకపోవడంతో ఆర్డీవోలు క్షేత్రస్థాయిలోకి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. కాగా, శనివారం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో ఈ రైల్వే లైన్‌కు నిధులు కేటాయించేనా? పాతికేళ్ల తమ నిరీక్షణ ఫలించేనా అని కోల్‌బెల్ట్ ప్రాంత ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాను కలుపుకుంటూ పోయే రామగుండం-మణుగూరు రైలు మార్గం ఏళ్లుగా ప్రతిపాదనలకే పరిమితమవుతున్నది. ఈ రైల్వే లైన్ సర్వే కోసం 2014లో కేంద్రం రూ. 10 కోట్లు కేటాయించింది. అప్పటి నుంచి 2017 వరకు సర్వే కొనసాగి మళ్లీ మొదటికొచ్చింది. ఇప్పటికే కోట్లాది రూపాయలు సర్వే కోసం రైల్వే శాఖ వెచ్చించినా ఎక్కడి గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఇటీవల రైల్వేశాఖ రూ. 2,911 కోట్లతో అంచనాలు రూపొందించి సర్వేకు ఆదేశించింది. రామగుండం నుంచి మణుగూరు వరకు 207.80 కిలోమీటర్ల పొడవునా సర్వే చేసి, భూ సేకరణ జరపాలని రైల్వే శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలోని మల్హర్, భూపాలపల్లి, గణపురంతో పాటు పెద్దపల్లి జిల్లాలోని ముత్తారం, మంథని, రామగిరి మండలాల పరిధిలో సర్వే చేయాలని ఆర్డీవో, సబ్ కలెక్టర్, అడిషనల్ కలెక్టర్‌లకు బాధ్యతలు అప్పగించింది. అయితే భూ సేకరణకు సంబంధించి రైల్వే శాఖ ఎలాంటి విధి విధానాలు ఖరారు చేయకపోవడం, ఏయే గ్రామాల నుంచి రైలు మార్గం వెళ్తుందో రూట్ మ్యాప్ ఇవ్వకపోవడంతో అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే చేయలేకపోతున్నారు. దీంతో ఈ సారైనా కొత్త రైల్వే మార్గానికి నిధుల కేటాయింపు జరిగేనా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

**కొత్తలైన్‌తో ఎంతో మేలు**

రామగుండం-మణుగూరు కొత్త రైల్వే లైన్‌తో బొగ్గు రవాణా సౌకర్యంతో పాటు ప్రజలకు ఎంతో మేలు జరగనుంది. ఈ మార్గం పూర్తయితే మణుగూరు , భూపాలపల్లి ఏరియా నుంచి సుమారు 70 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా అవుతుంది. ఈ క్రమంలో ఈ ప్రాంతం కోల్ కారిడార్‌గా అభివృద్ధి చెందే అవకాశముంది. మణుగూరు నుంచి రామగుండం వరకు 9 రైల్వే స్టేషన్లు ఏర్పాటు చేసే వీలుందని సింగరేణి అధికారులు చెబుతున్నారు. బొగ్గుతో పాటు ప్రయాణికుల రైళ్లు నడిపితే భూపాలపల్లి, ములుగు, పెద్దపల్లి ప్రాంత ప్రజలకు సౌకర్యవంతంగా ఉండడంతో పాటు మేడారం జాతర భక్తులకు కూడా ఉపయోగకరంగా ఉంటుంది. రామగుండం నుంచి వయా కొత్తగూడెం మీదుగా మణుగూరు వెళ్లాలంటే 349 కిలోమీటర్లు

# జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లిని కలిసిన జమ్మికుంట ఏఎంసి వైస్ చైర్మన్



**జమ్మికుంట, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్) :** ఆసియా లోనే రెండో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ గా పేరు పొందిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఇటీవల ప్రమాణ స్వీకారం చేయగా శనివారం మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన డిసిసి అధ్యక్షుడు కవ్వంపల్లి మాట్లాడుతూ, మార్కెట్ కు వచ్చే రైతులకు మెరుగైన సేవలు అందించాలని రైతులకు కష్టాలు లేకుండా చూడాలని వారికి అందుబాటులో ఉండి సేవలు అందించాలని వారికి సూచించారు. అంతేకాకుండా రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా అందరూ కలిసికట్టుగా పరిష్కరించాలని సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపినట్లు వారు తెలిపారు. ప్రణవ్ బాబు సూచనలతో గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా రెప రెపలాడాలని అందరిని కలుపుకొని పోయి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా అధ్యక్షుడు కాంగ్రెస్ నేతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాయినేని రాజేశ్వరరావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాతకాల అనిల్ యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ పంజాల అజయ్ ఉన్నారు

# కేంద్ర బడ్జెట్ రైతులు ఉద్యోగస్తులు, మధ్యతరగతి వర్గాలకు ప్రాధాన్యత



**కరీంనగర్, ఫిబ్రవరి 1(నినాదం న్యూస్ ):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సంక్షేమము, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల రుణ పరిమితి 5 లక్షల వరకు పెంపు, 7.7 కోట్ల కొత్త కిసాన్ క్రెడిట్ కార్డులు ఇవ్వడం, పప్పు దినుసుల కొనుగోలు, జాతీయ పత్తి కమిషన్ ఏర్పాటు, పండ్లు కూరగాయలకు నూతన పథకం, అదికోత్పత్తి వంగడాల పరిశోధనకు ప్రాధాన్యత రైతులకు లాభం చేకూర్చనున్నాయి. అలాగే సోలార్ విద్యుత్ తదితర రంగాలకు ప్రాధాన్యతనిస్తూ మరో ప్రధాన రంగమైన ఏంఎస్ఏంఈ కీ అనేక ప్రోత్సాహకాలు ఇవ్వడం జరిగింది. ఉద్యోగస్తులు, మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఆదాయ పన్ను 12 లక్షల వరకు పెంచడం పెద్ద ఊరట. మౌలిక రంగాలైన రైల్వే, రోడ్లు, విమానాశ్రయాల విస్తరణకు ప్రాధాన్యత. స్టార్ట్ అప్ కంపెనీలకు రాయితీలు, భీమా రంగంలో ఎఫ్డిఐ పరిధి పెంపు లాంటి అనేక కొత్త పథకాల ద్వారా దేశం అభివృద్ధి వైపు ప్రయాణించనుంది.

# మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావుకు వాకర్స్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**కరీంనగర్, ఫిబ్రవరి 1(నినాదం న్యూస్ ):** కరీంనగర్ తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు దిగ్విజయంగా 5 సంవత్సరములు కరీంనగర్ మేయర్ గా పదవి బాధ్యతలు నిర్వర్తించి పదవి విరమణ చేసిన సందర్భంగా కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో వాకింగ్ ట్రాక్ ,లైటింగ్స్, ట్రాక్ పై వాహనాలు రాకుండా స్టాపర్స్ ఓపెన్ జిమ్ తమ పదవీకాలంలో ఏర్పాటు చేసినందుకు . కృతజ్ఞతగా ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో వాకర్స్ అందరూ కలిసి సునీల్ రావు కు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి అంబేద్కర్ స్టేడియం వాకర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వాకర్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ గుడిపాటి రమణారెడ్డిరమణారెడ్డి ఏరియా కోఆర్డినేటర్ అన్నమనేని సుధాకర్ రావు పెంచాల కిషన్ రావు చాడ రవీందర్ రెడ్డి దాసరి అశోక్ వేల్పుల వెంకటేష్ గడ్డమీద రమేష్ గౌడ్, పోలీస్ సత్తన్న,బండవరం సుమన్ శ్యాంసుందర్ నాగార్జున చారి ఆడెపు కమలాకర్ కొండా శ్రీనివాస్ తడుపునూరు శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి,పెద్ది శ్రీనివాస్, శర్మ, క్రీడాకారులు, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో గిరిజనులకు తీవ్ర అన్యాయం

### -లోకిని రాజు తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు

**జమ్మికుంట, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్):** పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఏడాది బడ్జెట్ కేటాయింపుల్లో గతంలో ఎన్నడు లేని విధంగా గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూతాడి రవికుమార్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ రాష్ట్ర కోశాధికారి వనం రమేష్ లు ఒక ప్రకటనలో తీవ్రంగా ఆరోపించారు. వికసిత్ భారత్ అంటూ ప్రచారాన్ని ఊదరగొట్టిన కేంద్ర బిజెపి ప్రభుత్వం గిరిజనులను మరింత పేదరికంలో నెట్టే విధంగా బడ్జెట్ కేటాయింపులున్నాయని విమర్శించారు. మొత్తం 50,65,345 కోట్ల బడ్జెట్లో దేశ గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగబద్ధంగా కేటాయింపులు చేయాల్సిన 7 శాతం ప్రకారం గిరిజన సబ్ ప్లాన్ కు 3,54,574 కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం 1,29,249 కోట్లు మాత్రమే కేటాయించి గిరిజనులకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఇందులోనే గిరిజన వ్యవహారాల శాఖకు గత ఏడాది 13,000 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్లో అదనంగా కేవలం 1925 కలిపి 14,925 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని విమర్శించారు. గిరిజనుల అభివృద్ధికి నేరుగా ఉపయోగపడే రంగాల్లో కేటాయింపులు పూర్తిగా తగ్గించి కార్పోరేట్లు,బడా కాంట్రాక్టర్లు, ధనవంతుల ప్రయోజనాలకు లబ్ధి చేకూర్చే రంగాల్లో మాత్రం గణనీయమైన కేటాయింపులు చేసిందని అన్నారు. ఉన్నత విద్యలో గిరిజన విద్యార్థులను మరింత ప్రోత్సహించాల్సిన కేంద్ర ప్రభుత్వం గతేడాది 240 కోట్లు కేటాయించగా ఈ ఏడాది కేవలం 2 కోట్లు మాత్రమే కేటాయించడం దేనికి సంకేతమో కేంద్రం ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు గతేడాది 440కోట్లు కాగా ఈ ఏడాది 313కోట్లు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు గతేడాది 2432 కోట్లు కేటాయించగా ఏడాది 30 కోట్లు మాత్రమే అదనంగా పెంచి చూపించారన్నారు. దేశంలో గణనీయంగా పెరుగుతున్న గిరిజన విద్యార్థుల సంఖ్యతో పోల్చుకుంటే ఇవి ఏమాత్రం సరిపోవని ఆందోళన వ్యక్తం చేశారు. అర్థంపర్థం లేని పథకాల పేర్లు పెట్టి గిరిజనులను మాయ చేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ధరిత్రి ఆబా జన్ జాతీయ గ్రామ్ వికాస్ అభ్యాన్ పథకానికి గతేడాది కేటాయించిన 500 కోట్లు ఖర్చు చేయకుండానే ఈ ఎడాది ఏకంగా 2000 కోట్లకు పెంచిందని అన్నారు.రాజ్యాంగబద్ధంగా 275(1) అధికరణ ద్వారా షెడ్యూల్డ్ ప్రాంత గిరిజనుల అభివృద్ధికి గ్రాంట్ గా ఇవ్వాల్సిన నిధులను సైతం పెంచకపోవడం దుర్మార్గమని ఆరోపించారు. దీనికి గతేడా 1541 కోట్లు కేటాయించగా ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా అదనంగా కేటాయించలేదని వాపోయారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో భాగంగా ఎన్నికల ముందు హడావిడిగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో గిరిజన యూనివర్సిటీని నిర్మించి ప్రారంభిస్తామని ప్రకటించారు. కానీ ఈ బడ్జెట్లో ఆంధ్ర తెలంగాణ యూనివర్సిటీలకు కలిపి ఒక్క రూపాయి కూడా కేటా యించకుండా గిరిజనులను మోసం చేసిందన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**పెద్దపల్లి, ఫిబ్రవరి02(నినాదం న్యూస్):** విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని సహాయక డివిజనల్ ఇంజనీర్ రాజ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.రంగంపలి సబ్ స్టేషన్ పరిధిలో 33 కేవీ లైన్ మరమ్మత్తుల కారణంగా ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్, సామిల్, సాయి గార్డెన్,వెంకటపద్మా ఫంక్షన్ హాల్,భారత్ పెట్రోల్ పుంపు,రిలయన్స్ పెట్రోల్ పుంపు, రంగంపల్లి గ్రామం, రామాలయం, టీవీఎస్ షోరూమ్, కలెక్టరేట్,పెద్దకల్వల,నిట్టూరు పెద్దబోంకూరు, నిమ్మనపల్లి పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని సహాయక డివిజనల్ ఇంజనీర్ డి.రాజ్ కుమార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న రైతులు...



**మంథని ఫిబ్రవరి 1( నినాదం న్యూస్):** ముత్తారం మండల వ్యాప్తంగా ఉచితంగా ఇసుక రవాణా చేసుకోవచ్చని మండలంలో ప్రభుత్వం రెండు రీచ్ లను ఏర్పాటు చేసింది. శనివారం ఇసుక రవాణా జరుగుతుండగా రహదారి ఇరువైపులా ఉన్న పొలాల్లో దుమ్ము, దూళి లేచి పాక్షికంగా దెబ్బతింటున్నాయని రహదారిపై నీటిని వెదజల్లుతే తప్ప రవాణా చేసే ప్రసక్తే లేదని రైతులు ఇసుక టాక్టర్లను అడ్డుకున్నారు.

## మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన మైనార్టీ కాంగ్రెస్ శ్రేణులు



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 01(నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మున్సిపల్ నూతన కమిషనర్గా బాద్యతలు స్వీకరించినా మహమ్మద్ నియజ్ ను కాంగ్రెస్ మైనార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా క లిసి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కా ర్యక్రమంలో పట్టణ మైనార్టీ టౌన్ అధ్యక్షుడు స య్యద్ ఫారుక్, మాజీ మూడో వార్డు కౌన్సిలర్ ని షాద్ రఫిక్ దంపతుల తో పాటు మైనార్టీ నాయ కులు పాల్గొన్నారు.

## తాజా, మాజీ మున్సిపల్ చైర్మన్‌కు ఘన సన్మానం

**జమ్మికుంట, ఫిబ్రవరి 1 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ తాజా, మాజీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు ఐదు సంవత్సరాల పదవీకాలం ఇటీవల ముగిసినందున అతనిని బిఆర్ఎస్ పార్టీ అర్బన్ ప్రెసిడెంట్ టంగుటూరి రాజకుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ 30 వార్డుల అధ్యక్షులు అతని స్వగృహంలో శనివారం రోజున పూలదండలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అర్బన్ ప్రెసిడెంట్ టంగుటూరి రాజ్ కుమార్ తో పాటు వార్డు అధ్యక్షులు ఎల్కపెల్లి రాజేష్, కాటిపల్లి మధుసూదన్ రెడ్డి, బిట్ల శ్రీనివాస్, ఎండి ఖదీర్ ,మాణిక్యం, సాయి, బుర్ర సంపత్, రామస్వామి, జమీర్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, అయిబు ఫస్యుద్దీన్, ముద్రగడ నవీన్ కుమార్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, నాగపురి శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్, తిరుపతి, పంజాల వీరస్వామి, దీటి భీమన్న తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసివున్న ఇంట్లో చోరీ

**-12 తులాల బంగారం, వెండి ఆభరణాలు చోరీ**
**-పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో జరిగిన సంఘటన**



**కోదాడ, ఫిబ్రవరి 1(నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో తాళం వేసి వున్న ఇళ్లలో వరుస దొంగతనాలు చోటు చేసుకుంటున్నాయి. శుక్రవారం ఒక దొంగతనం వెలుగులోకి రాగా, శనివారం మరో ఇంట్లో జరిగిన దొంగతనం వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీమన్నారాయణ కాలనీ లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ కి పాల్పడిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా వున్నాయి . కోదాడ పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీకి చెందిన ఎం ఎల్ నరసింహా రావు గతంలో రెవెన్యూ శాఖలో డిప్యూటీ ఎం ఆర్ వో గా పని చేసి రిటైర్ అయ్యారు. ఆయన కుటుంబ సభ్యుల హాస్పిటల్ పని నిమిత్తం రెండు రోజుల క్రితం తమ ఇంటికి తాళం వెళ్లారు. ఆ ఇంటికి తాళం వేసి వుండటాన్ని గమనించిన కొందరు గుర్తు తెలియని తాళం పగుల గొట్టి ఇంటిలోకి చొరబడి కబోర్డ్స్ , తలుపులు పగలగొట్టి బీరువా లో నగలు దొంగిలించారు. శనివారం చుట్టుపక్కల వారు ఇంటి తాళాలు పగుల గొట్టి వుండటాన్ని గమనించి నరసింహారావు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీనితో వారు ఇంటికి వచ్చి చూడగా దొంగతనం జరిగినట్లుగా గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ సంఘటనలో ఇంట్లో ఉన్న 12 తులాల బంగారు ఆభరణాలు , 500 గ్రాముల వెండి అపహరణకు గురైనట్లుగా గుర్తించారు. వాటి విలువ పదిహేను లక్షల రూపాయల ఉటుందని తెలిపారు.ఈ విషయం సమాచారం తెలుసుకున్న కోదాడ పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. ఈ సంఘటన పై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

# ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఏ.బీ. వెంకటేశ్వరరావు



**అమరావతి,ఫిబ్రవరి1(నినాదం న్యూస్):** ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏ.బీ. వెంకటేశ్వరరావును ప్రభుత్వం నియమించింది. రెండేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. అందుకు సంబంధించిన ఉత్తర్వులను హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ శనివారం జారీ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం.. ఏబీ వెంకటేశ్వరరావుపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడింది. అందులో భాగంగా ఆయనను రెండుసార్లు సస్పెండ్ చేసింది. ఒకసారి ఆయన న్యాయస్థానంకు వెళ్లి.. ఊరట పొందారు. మరో సారి సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు వెళ్లి ఊరట పొందాల్సిన పరిస్థితి ఏర్పడింది. చివరకు రిటైర్మంట్ సమయంలో ఆయనకు పోస్టింగ్ సైతం ఇవ్వలేదు. దీంతో ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆ క్రమంలో రిటైర్మంట్ అయ్యే ఒక్క రోజు ముందు ఆయన పోస్టింగ్ పొందారు. ఆ మరునాడు ఆయన రిటైర్ అయ్యారు. అయితే సస్పెన్షన్ సమయంలో రావాల్సిన బకాయిలను సైతం ఏబీ వెంకటేశ్వరరావుకు విడుదల చేయాలంటూ ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు సైతం జారీ చేసింది. తాజాగా ఆయన్ని ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. 2014-2019 టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏబీ వెంకటేశ్వరరావు ఇంటిలిజెన్స్ చీఫ్‌గా పని చేశారు. 2019 జూన్‌లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అనంతరం ఏబీవీని ఆ పోస్టింగ్ నుంచి తప్పించింది. ఆ తర్వాత ఆయన ఏరోస్టాట్, యూఏవీ భద్రత పరికరాల కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడ్డారంటూ సదరు ప్రభుత్వం ఆరోపించింది. ఆ క్రమంలో 2020, ఫిబ్రవరిలో ఆయన్ని సస్పెండ్ చేసింది. దీంతో ఆయన కోర్టును ఆశ్రయించారు. తాను ఎలాంటి అక్రమాలు చేయలేదని కోర్టుకు వివరించారు. 2022లో ఆయనపై కోర్టు సస్పెన్షన్ ఎత్తివేయాలని ఆదేశించింది. దీంతో ఆయన్ని ప్రింటింగ్ ప్రెస్ కమిషనర్‌గా నియమించింది నాటి వైసీపీ ప్రభుత్వం. మళ్లీ 2022 జూన్ 28న రెండోసారి ఆయన్ని సస్పెండ్ చేసింది. సస్పెన్షన్‌ను ఆయన సవాలు చేస్తూ కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. అక్కడ సైతం ఆయన సస్పెన్షన్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఆయన పదవీ విరమణకు ఒక రోజు ముందు ఏబీ వెంకటేశ్వరరావుకు జగన్ ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. దీంతో బాధ్యతలు చేపట్టిన కొద్ది గంటలలోనే ఆయన రిటైర్ అయ్యారు.

# ప్రతీ బడ్జెట్‌లో నిర్మలది ప్రత్యేకతే

**-మధుబని డిజైన్ సారీలో ఆకట్టుకున్న ఆర్థికమంత్రి**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(నినాదం న్యూస్):** బడ్జెట్ ప్రవేశ పెట్టడంలో నిర్మలమ్మ ప్రత్యేకతే వేరు. నిర్మలమ్మ ఈ సారి ఎలాంటి చీర ధరించి బడ్జెట్ సమర్పిస్తారో అని ఆసక్తిగా ఎదురుచూస్తారు. వరసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టి ఇది వరకూ మరే ఆర్థిక మంత్రికి లేని రికార్డును ఖాతాలో వేసుకున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. మరో విషయంలోనూ తన ప్రత్యేకతను కొనసాగిస్తున్నారు. బడ్జెట్ సమర్పించిన ప్రతిసారీ భారతీయ సంప్రదాయ ఔన్నత్యం ప్రతిబింబించేలా సంప్రదాయ చేనేత చీరలు ధరించి అందరినీ కట్టిపడేస్తున్నారు. ఈసారి కూడా ఒక మధుబని అనే అరుదైన కళను చీర ద్వారా దేశ ప్రజలకు పరిచయం చేశారు. దీంతో ఈ చీరను గిఫ్ట్‌గా ఇచ్చిన దులారీ దేవీ పేరు కూడా ఇప్పుడు మార్మోగిపోతోంది.. ఎప్పట్లానే ప్రత్యేకమైన చేనేత చీర ధరించి ఫిబ్రవరి 1న 2025-26 సాధారణ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు నిర్మలమ్మ. బడ్జెట్ లోని అంశాలతో పాటు వస్త్రధారణ కూడా దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. సాంప్రదాయ పసిడి అంచు గల క్రీమ్ కలర్ చేనేత చీర, ఎరుపు రంగు బ్లౌజ్ ధరించి ఆకర్షించారు. చీరపైన ఉన్న మధుబని డిజైన్ అందరినీ కట్టిపడేసింది. 2021 పద్మశ్రీ అవార్డు గ్రహీత దులారీ దేవి బహూకరించిన చీరను ధరించి మధుబని కళ ప్రాశస్త్యం దేశ ప్రజలకు చాటిచెప్పారు. మధుబని కళ అంటే ఏమిటా అని ఫ్యాషన్ ప్రియులు ఇప్పుడు తెగ వెతికేస్తున్నారు. భారతీయ చేనేత వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉంది. బీహార్‌లోని మిథిలా నగరానికి చెందిన మరుగునపడిన అరుదైన చేనేత కళల్లో మధుబని కళ ఒకటి. ఈ సాంప్రదాయ జానపద కళలో అందంగా, సున్నిత దారాలు, ఆకర్షణీయమైన రంగులతో చీరపై పూలు, ప్రకృతి, పురాణాలు, రేఖాగణిత డిజైన్లు రూపొందిస్తారు. ఓ సందర్భంలో మధుబని కళలో నైపుణ్యానికి గుర్తుగా 2021లో పద్మశ్రీ అవార్డు అందుకున్న దులారీ దేవిని మిథిలాలో కలుసుకున్నారు నిర్మలమ్మ. అప్పుడామె ఆర్థిక మంత్రికి మధుబని చీరను గిఫ్ట్‌గా ఇచ్చారు. ఆమె కోరిక మేరకు 2025-26 బడ్జెట్ సమర్పించేటప్పుడు అందమైన మధుబని మోటిఫ్ బోర్డర్ చీరను ధరించినట్లు తెలుస్తోంది.

## స్విమ్మింగ్ లో కాంస్య పతకం అందుకున్న స్విమ్మర్ రాజు



**వరంగల్ ఫిబ్రవరి 1 ( నినాదం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ ఐజి రమేష్ రెడ్డి చేతుల మీదుగా వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) స్విమ్మింగ్ 100 మీటర్స్ బటర్ ఫ్లై విభాగంలో కాంస్య పతకం అందుకున్నారు.రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడలు 28 జనవరి నుండి 01 ఫిబ్రవరి వరకు 3వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ - 2025 కరీంనగర్ జిల్లాలో నిర్వహించారు. స్విమ్మింగ్ 100 మీటర్స్ బటర్ ఫ్లై విభాగంలో కాంస్య పతకం (బ్రాంజ్ మెడల్) ను తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ ఐజి రమేష్ రెడ్డి చేతుల మీదుగా వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు)కు అందుకున్నారు.ఈ సందర్భంగా స్విమ్మర్ రాజు ఈత పోటీలలో కాంస్య పతకం సాధించినందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా (ఐపిఎస్), వరంగల్ పోలీస్ కమిషనరేట్ స్పోర్ట్స్ జట్టు మేనేజర్ ఏ.సి.పి నాగయ్య, స్విమ్మింగ్ ఇంచార్జ్ ఆర్.ఐ (ఎం.టి ఓ) టీ.శ్రీధర్, పోలీస్ ఉన్నతాధికారులు క్రీడాకారులు ప్రత్యేకంగా అభినందించారు.

## కేబినేట్ మంత్రుల జీతాల కోసం రూ.1,024.30 కోట్లు బడ్జెట్‌లో కేటాయింపులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి1(నినాదం న్యూస్):** కేంద్ర మంత్రులు, క్యాబినెట్ సెక్రటేరియట్, ప్రధానమంత్రి కార్యాలయం ఖర్చులు, ఆతిథ్యం, వినోదాల కోసం కేంద్ర బ్జడెట్‌లో రూ.1,024.30 కోట్లు కేటాయించారు. 2024-25 బడ్జెట్‌లో కేటాయించిన రూ.1,021.83 కోట్ల కంటే ఇది కొంచెం ఎక్కువే. రాబోయే ఆర్థిక సంవత్సరంలో కేంద్ర మంత్రుల ఖర్చుల కోసం రూ.619.04 కోట్లు కేటాయించారు. 2024-25లో ఇది రూ.540.95 కోట్లుగా ఉంది. క్యాబినెట్ మంత్రులు, సహాయ మంత్రులు, మాజీ ప్రధానుల జీతాలు, ఇతర భత్యాలు, ప్రయాణ ఖర్చులు, వీవీఐపీల కోసం ప్రత్యేక విమాన ప్రయాణాలు వంటి ఖర్చుల కోసం ఈ నిధులు వినియోగిస్తారు. ఇలాగా, జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్‌కు 2024-25లో రూ.270.08 కోట్లు కేటాయించగా, ఈసారి రూ.182.75 కోట్లకు కుదించారు. ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయానికి, జాతీయ పరిశోధనా ఫౌండేషన్ పరిపాలనా ఖర్చులకు రూ.70.12 కోట్లు కేటాయించారు. 2024-25లో రూ.65.72 కోట్లు వినియోగించారు. మరోవైపు క్యాబినెట్ సెక్రటేరియట్‌కు రూ.75.68 కోట్లు (2024-25లో రూ.73.98 కోట్లు), ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) పరిపాలనా ఖర్చులకు రూ.70.91 కోట్లు (2024-25లో రూ. 65.30 కోట్లు) కేటాయించారు. 2024-25లో మాదిరిగానే ఆతిథ్యం, వినోద ఖర్చుల కోసం ప్రస్తుత బ్జడెట్‌లో కూడా రూ.4 కోట్లుగా పేర్కొన్నారు. అలాగే మాజీ గవర్నర్లకు సెక్రటేరియట్ సహాయం చెల్లింపుల కోసం గతంలో మాదిరిగానే రూ.1.80 కోట్లు కేటాయించారు.